# కవులు-రచయితలు

10వ తరగతి

## ఎఱ్ఱన

SA-29-06-2025



- ఎఱ్ఱన మహాభారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో మూడవకవి.
- ఈయన క్రీశ 14 వ శతాబ్దానికి చెందిన కవి. TET-II-2024
- **తల్లిదండ్రులు :** పోతమ్మ, సూరన
- పాకనాడు సీమ (నెల్లూరు జిలాల కందుకూరు సమీపంలో గుడ్లూరు గ్రామం) లో జన్మించారు.
- అద్దంకిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన **ప్రోలయ వేమారెడ్డి** ఆస్థానకవిగా పనిచేశారు.
- **రచనలు :** రామాయణం, హరివంశం, అరణ్యపర్వశేషం, నృసింహపురాణం,
- **బిరుదులు :** శంభుదాసుడు, ప్రభంద పరమేశ్వరుడు
- **రచనాశైలి :** సూక్తి వైచిత్రి

## మూలింటి చంద్రకళ



- జననం: 06.09.1969 మరియు మరణం: 05.12.2004
- **తల్లిదండ్రులు:** రాజగోపాల్, విమలమ్మ, చిత్తూరు జిల్లా **'అరగొండ'**లో జన్మించారు.
- నిరుపేదల జీవిత వాస్తవాలను కథావస్తువుగా తీసుకొని, రచనలు చేసిన కథారచయిత్రి – **మూలింటి చంద్రకళ** గారు.
- వీరి భర్త రామకృష్ణ గారి సహకారంతో కథలు, కథానికలు రాశారు.
- ముఖ్య రచనలు : **ఒక ప్రయాణం, బతుకు గంప, ఒక రైతుకథ** ముఖ్యమైనవి.
- **భానుమతి రామకృష్ణ** గారి 'అత్తగారి కథలకు', **మునిమాణిక్యం నరసింహరావు** గారి 'కాంతం కథలకు' రేడియోలో ప్రసంగ వ్యాసాలు చేశారు.
- **బతుకుగంప** అను పాఠ్యాంశం ఆమె కథల నుండి స్వీకరించబడింది.

| | | |
|---|---|---|
| 1. | మారద వెంకయ్య | క్రీ.శ. 1550-1600 మధ్య కాలానికి చెందిన కవి.<br>వీరు భాస్కరశతకం రచించారు.<br>ఈ శతకం ఉదాహరణ పూర్వకమైన నీతిబోధలతో కొనసాగుతుంది.<br>ఇది తెలుగులో వచ్చిన మొదటి దృష్టాంత శతకం. |
| 2. | ధూర్జటి | 16వ శతాబ్దానికి చెందినవారు.<br>శ్రీకృష్ణదేవరాయల అష్టదిగ్గజకవులలో ధూర్జటి ఒకరు.<br>**శ్రీకాళహస్తీశ్వర శతకం, శ్రీకాళహస్తి మాహాత్మ్యం** రచించారు. |
| 3. | పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి | 17వ శతాబ్దానికి చెందిన కవి. కడప జిల్లావాసి.<br>కాలజ్ఞానం, కాళికాంబసప్తశతి, సిద్ధగురుబోధ, వీరకాళికాంబ శతకం వంటి రచనలు చేశారు. |
| 4. | వేమన | క్రీ.శ 1652-1730 మధ్యకాలానికి చెందిన కవి అని పరిశోధకుల అభిప్రాయం.<br>ఈయన శ్రీ సత్యసాయి జిల్లా **కటారుపల్లిలో** సిద్ధి పొందారు.<br>విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో **ఆటవెలది** ఛందస్సులో పద్యాలను రచించారు. |
| 5. | ఏనుగు లక్ష్మణకవి | క్రీ.శ. 1720-1780. కాకినాడ జిల్లా పెద్దాడ గ్రామవాసి.<br>భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని సుభాషిత రత్నావళి పేరుతో తెలుగులోకి అనువదించారు. TET-II-2024<br>**రచనలు:** రామేశ్వరమాహాత్మ్యం, విశ్వామిత్ర చరిత్ర, గంగామాహాత్మ్యం, రామవిలాసం |

Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| 7. | శ్రీమతి దార్ల సుందరీమణి | ➾ 19వ శతాబ్ది కవయిత్రి. పల్నాడు జిల్లాలోని చర్లగుడిపాడులో జన్మించారు.<br>➾ 1833లో భావలింగ శతకం రచించారు. |
| 8. | త్రిపురనేని రామస్వామి చౌదరి | ➾ క్రీ.శ 1887-1943. కృష్ణాజిల్లా అంగలూరులో ఒక రైతు కుటుంబంలో జన్మించారు.<br>➾ కుప్పుస్వామి శతకం, సూతపురాణం, ఖూని, రాణా ప్రతాప్ వంటి రచనలు చేశారు. |
| 9. | షేక్ మహమ్మద్ హుస్సేన్ | ➾ 20వ శతాబ్దానికి చెందిన కవి. ఏలూరు జిల్లా దొరసానిపాడు గ్రామంలో జన్మించారు.<br>➾ హరిహరనాథ శతకం వంటి రచనలు చేశారు. |
| 10. | గాదేపల్లి సీతారామ మూర్తి | ➾ క్రీ.శ 1935-2018. బాపట్ల జిల్లా అద్దంకి నివాసి.<br>➾ ఈయన 20వ శతాబ్దానికి చెందినవారు.<br>➾ వేంకటాద్రీశ్వర శతకం, అశ్వత్థామ, సుందరోత్పల రామాయణం వంటి రచనలు చేశారు. |
| 11. | తాళ్లపాక పెద్ద తిరుమలాచార్యులు | ➾ క్రీస్తుశకం 1460-1548 మధ్య కాలానికి చెందిన కవి.<br>➾ పదకవితా పితామహుడైన తాళ్లపాక అన్నమాచార్యుని రెండవ కుమారుడు.<br>➾ సుదర్శన రగడ, వేంకటేశ శతకము, వేంకటేశ్వర వచనాలు, ఆధ్యాత్మ సంకీర్తనలు వంటి రచనలు చేశారు. |

## వాసిరెడ్డి సీతాదేవి



- ✓ జననం : 15.12.1933
- ✓ మరణం : 13.04.2007
- ➾ వాసిరెడ్డి సీతాదేవి **గుంటూరు** జిల్లా చేబ్రోలులో జన్మించారు. నాగపూర్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ చేశారు.
- ➾ 39 నవలలు, 100 కి పైగా కథలు రాశారు.
- ➾ ఈమె రాసిన మట్టి మనిషి 14 భాషలలోకి అనువాదం చేశారు.
- ➾ ఈమె నవలలు దూరదర్శన్‌లో సీరియల్‌గా, సినిమాలుగా వచ్చాయి.
- ➾ జవహర్ బాలభవన్ డైరక్టర్‌గా పనిచేశారు.
- ➾ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం **ఐదుసార్లు** అందుకున్నారు. ఈమెను **ఆంధ్ర ఫెర్ల్‌బక్** అని పిలుస్తారు.
- ➾ ఉపన్యాస కళ పాఠ్యభాగం సీతాదేవి గారి **సాహిత్య, సామాజిక వ్యాస సంపుటి** నుండి గ్రహించబడింది.

## డాక్టర్ ఉమర్ అలీషా


- ➾ కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా) పిఠాపురంలో జన్మించారు.
- ➾ **జననం:** 28.02.1885 మరియు **మరణం:** 23.01.1945
- ➾ వీరి తల్లిదండ్రులు **చాంద్‌బీబి, మొహియ్యుద్దీన్ బాబ్జా** వీరు తెలుగులో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించి మహాకవిగా, వక్తగా, అవధానిగా, ఆధ్యాత్మికవేత్తగా, బహుభాషా పండితునిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రసిద్ధి చెందారు.
- ➾ వీరి గురుపీఠం **'జ్ఞానసభ'** పేరిట ప్రసిద్ధి చెందింది.



- ➾ మణిమాల, అనసూయాదేవి, చంద్రగుప్త, విషాద సౌందర్యం మొదలైన నాటకాలు రాశారు.
- ➾ **ఖండకావ్యములు, బ్రహ్మవిద్యా విలాసం, సూఫీ వేదాంత దర్శనం, మహమద్ రసూల్ వారి చరిత్ర** మొదలైన పద్య గ్రంథాలు రచించారు.
- ➾ **ఈశ్వరుడు, మహమ్మద్ వారి చరిత్ర, సాధన పథం** మొదలైనవి వీరి గద్యరచనలు.
- ➾ వీరు ఏకాంకికలు, ప్రహసనాలు, నవలలు, కథలసంగ్రహం, అనువాదాలు మొదలైన రచనలు కూడా చేశారు.
- ➾ బిరుదులు: **పండిట్, మౌల్వీ**
- ➾ **ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ అమెరికా గౌరవ డాక్టరేట్** తో వీరిని సత్కరించింది.
- ➾ **జలియన్ వాలాబాగ్** పాఠ్యాంశం వీరి **'ఖండ కావ్యములు'** అనే గ్రంథం నుండి స్వీకరించబడింది.

Scanned with OKEN Scanner

## వై.సి.వై రెడ్డి



- అభ్యుదయ కవిగా, రచయితగా పేరు గాంచాడు.
- వై.సి. వి. రెడ్డి పూర్తి పేరు **యమ్మనూరు చినవెంకట రెడ్డి.**
- **జననం: 26.03.1926 మరియు మరణం: 08.10.1989**
- తల్లిదండ్రులు: **లక్ష్మమ్మ, కొండారెడ్డి**
- ఈయన **వైయస్ ఆర్ (కడప)** జిల్లాలో **బోనాల** గ్రామంలో జన్మించారు.
- **రచనలు: 'తొలకరి చినుకులు', మేనక, రంభ, సింధూర రేఖ, దక్షిణ నీలము, వైజయంతి, పారిజాతం** మొదలైన కావ్యాలు.
- **'గట్టిగింజలు'** కథల సంపుటి రచించారు.
- ప్రకృతి సందేశం పాఠ్యభాగం వీరి సమగ్ర సాహిత్యం నుండి స్వీకరించబడింది.

## శీలా వీర్రాజు



- శీలా వీర్రాజు రాజమండ్రిలో జన్మించారు.
- వీరి తల్లిదండ్రులు వీరభద్రమ్మ, సూర్యనారాయణ.
- **జననం: 22,04, 1989 మరియు మరణం: 01,06, 2022**
- ఆయన రచయితగా, చిత్రకారుడుగా తనదైన ముద్ర వేశారు.
- **కథా సంపుటాలు :** సమాధి, మబ్బుతెరలు, రంగుటద్దాలు, ఊరు వీడ్కోలు చెప్పింది, మనసులో కుంచె, మొదలైన కథా సంపుటాలు,
  **కవితా సంపుటాలు :** కొడిగట్టిన సూర్యుడు, కిటికీకన్ను, ఎర్రడబ్బా రైలు, పడుగుపేకల మధ్య జీవితం
- **నవలలు :** మైనా, కరుణించని దేవత, వెలుగురేఖలు
- వీరు **'శీలావీ'**గా సుపరిచితుడు.
- 1969లో **'మైనా'** నవలకు **ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి** పురస్కారం లభించింది.
- చేజారిన బాల్యం అను పాఠ్యాంశం శీలా వీర్రాజు వ్యాస సంపుటి **'కలానికి ఇటూ అటూ'** నుండి గ్రహించబడింది.

## డా. వి. చంద్రశేఖరరావు



- వర్ధమాన కథా రచయితలలో **డా. వి.చంద్రశేఖరరావు** ఒకరు.
- **జననం :** 18.04.1959 మరియు మరణం : 08.07.2017
- **తల్లిదండ్రులు:** మహాలక్ష్మి, దేవసహాయం గార్లు. వీరు **ప్రకాశం** జిల్లాలో జన్మించారు.
- **'జీవని' మాయాలాంతరు, ద్రోహవృక్షం, లెనిన్స్** మొదలైన కథా సంపుటాలు.
- **నల్లమిరియంచెట్టు, ఐదుహంసలు, ఆకుపచ్చని దేశం** నవలలను రాశారు.
- **జీవని కథ** నాటకంగా రూపొంది 1991లో ఆకాశవాణిలో ప్రసారమై జాతీయ స్థాయిలో ఉత్తమ నాటకంగా బహుమతి పొందింది.
- వీరు కథాశిల్పంలో నూతన ఒరవడి సృష్టించారు.
- జీవని అను పాఠం వీరి **'జీవని' కథల సంపుటి** నుండి గ్రహించబడింది.

## శ్రీ కృష్ణదేవరాయులు



- శ్రీ కృష్ణదేవరాయలు 16వ శతాబ్దికి చెందినవాడు.
- విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన తుళువవంశ ప్రభువు.
- సంస్కృత, ఆంధ్ర, కన్నడ భాషలలో పండితుడు.
- సంస్కృత భాషలో **మదాలస చరిత్ర, సత్యవధూప్రీణనము, జ్ఞానచింతామణి, రసమంజరి** మొదలైన మధురకావ్యాలు రచించాడు.
- అష్టదిగ్గజ కవిపండితులను పోషించడంతో బాటు తెలుగులో 'ఆముక్తమాల్యద' ప్రబంధాన్ని రచించాడు.
- **బిరుదులు :** 'సాహితీసమరాంగణ సార్వభౌముడు', 'మూరు రాయర గండడు', 'ఆంధ్రభోజుడు'

Scanned with OKEN Scanner

- రాయల వారి రచనల్లో సామాన్య జనుల జీవితాలలో కనబడే చిన్న చిన్న సంగతులే అద్భుత రసాత్మక ఆవిష్కరణలవుతాయి.
- రాయలు తన చిన్నతనంలో సామాన్య ప్రజల మధ్య తిరుగుతూ, వారి జీవితాలను సూక్ష్మంగా పరిశీలించి ఉండి ఉండడం వల్ల సహజసుందర వర్ణనలు వారి రచనల్లో కనిపిస్తాయి అని ప్రతీతి.
- తెలుగు సాహిత్యంలో ఈ యుగాన్నే **ప్రబంధయుగం** అని అంటారు.
- రాజధర్మం అను పాఠ్యభాగం **ఆముక్తమాల్యద**లోని **చతుర్థాశ్వాసం** నుండి గ్రహించబడింది.

## గురజాడ అప్పారావు



- గురజాడ అప్పారావు విశాఖపట్నం సమీపంలో రాయవరంలో జన్మించారు.
- ఆధునిక సాహిత్యానికి **వేగుచుక్క** – గురజాడ.
- జననం : 21.09.1862 మరియు మరణం : 30.11.1915
- **తల్లిదండ్రులు:** కౌసల్యమ్మ, వెంకట రామదాసు.
- కన్యాశుల్కం వంటి నాటకంతో పాటు గురజాడ **కొండుభట్టీయం, బిల్హణీయం** అనే రెండు అసంపూర్ణ నాటకాలు.
- **ముత్యాలసరాలు** అనే కవితా సంపుటి, **దిద్దుబాటు, పెద్ద మసీదు, మీ పేరేమిటి? సంస్కర్త హృదయం, మెటిల్డా** అనే కథలు రాశారు.
- 1892 ఆగస్టు 13న విజయనగరంలో **కన్యాశుల్కం** మొదటి నాటక ప్రదర్శన జరిగింది.
- ఈ నాటకం 1897సం॥లో అచ్చయ్యింది. చేర్పులు మార్పులతో 1909 సం॥లో రెండవ కూర్పు వచ్చింది.
- కన్యాశుల్కం పాఠ్యభాగం **కన్యాశుల్కం** నాటకంలోని **ద్వితీయాంకం** మొదటి భాగం నుండి స్వీకరించబడింది.
- గురజాడ అప్పారావు గారి కన్యక తొలిసారి ఆంధ్రభారతి పత్రికలో ప్రచురించబడింది. **SA-29-06-202**

## నేతల ప్రతాప్‌కుమార్



- నేతల ప్రతాప్ కుమార్ నేటి తూర్పుగోదావరి జిల్లా (ఒకప్పుడు పశ్చిమగోదావరి) నిడదవోలు మండలం విజ్జేశ్వరం గ్రామంలో జన్మించారు.
- జననం: 13.08.1965 మరియు మరణం: 08.06.2021
- **తల్లిదండ్రులు :** శాంతకుమారి, సత్యం
- **రచనలు:** పాలకంకి, దళితనానీలు, అన్నంగిన్నె, భీంపాలరాగం, పుట్టినరోజు ఒక్కటే, బౌద్ధభాషితాలు, బుద్ధిజం–శాస్త్రీయత, నాభూమికి నేనే, సమతావసంత గానం, పిల్లలకోసం అంబేడ్కర్ కథ, నాగపూర్ యాత్ర తదితర గ్రంథాలు రాశారు.
- విమల శాంతి జాతీయ కవితా పురస్కారం అందుకున్నారు.
- **యుద్ధవిజేత** అను పాఠం సమతావసంతగానం' కవితా సంపుటి నుండి గ్రహించబడింది.

## ఎస్. గంగప్ప



- సాహిత్య పరిశోధకుడు, బహుగ్రంథకర్త అయిన ఎస్ గంగప్ప గారి పూర్తి పేరు శ్రీరామప్పగారి గంగప్ప.
- జననం: 08.11.1936 మరియు మరణం: 07.10.2022
- వీరు ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకా నల్లగొండ్రాయని అనే గ్రామంలో జన్మించారు.
- తల్లిదండ్రులు వెంకటప్ప, కృష్ణమ్మలు. సుమారు 100కు పైగా గ్రంథాలు రాసి ప్రచురించారు.
- వీరు **సాహిత్యసుధ, సాహిత్యానుశీలన, తెలుగులో పదకవిత, క్షేత్రయ్య పదసాహిత్యం, అన్నమాచార్యులు– ఇతర ప్రముఖ వాగ్గేయకారులు తులనాత్మక అధ్యయనం, జాతికి ప్రతిబింబం జానపద సాహిత్యం** మొదలైన గ్రంథాలు రచించారు.
- 1972 మరియు 1981 లలో ఆంధ్రప్రదేశ్ తెలుగు సాహిత్య అకాడమి అవార్డును పొందారు.
- సూక్తిసుధ అను పాఠ్యాంశం వీరు రచించిన **"సాహిత్యాను శీలన"** గ్రంథం నుండి స్వీకరించబడింది.

Scanned with OKEN Scanner

# 9వ తరగతి

## నన్నయ భట్టు



| | | |
|---|---|---|
| **కవి** | : | నన్నయ భట్టు |
| **కాలం** | : | 11వ శతాబ్దం |
| **తల్లిదండ్రులు** | : | నరసమ్మ, డా॥ అప్పన్న |
| **ఆస్థానం** | : | రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి **17-10-2024**<br>(తూర్పు చాళుక్యరాజు) |
| **రచనలు** | : | మహాభారతంలోని ఆది, సభా, అరణ్య పర్వాలు<br>(అరణ్య పర్వంలో 3½ ఆశ్వాసాలు, 142వ పద్యం వరకు మాత్రమే)<br>చాముండికా విలాసం, ఇంద్రవిజయం, ఆంధ్రశబ్దచింతామణి (వ్యాకరణ గ్రంథం) |
| **బిరుదులు** | : | ఆదికవి,వాగమ శాసనుడు |
| **కవితా లక్షణాలు** | : | అక్షర రమ్యత, ప్రసన్న కథాకవితార్థయుక్తి, నానారుచిరార్థసూక్తి నిధిత్వం. |
| **సమకాలీన కవులు** | : | నారాయణ భట్టు, పావులూరి మల్లన, వేములవాడ భీమకవి, మల్లిమరేచన,అధర్వణుడు |

## తాపీ ధర్మారావు

| | | |
|---|---|---|
| **కవి** | : | తాపీ ధర్మారావు |
| **కాలం** | : | 19-09-1887- 08-05-1973 |
| **తల్లిదండ్రులు** | : | నరసమ్మ, డా॥ అప్పన్న |
| **జన్మస్థలం** | : | ఒరిస్సాలోని బెర్హంపూరు |
| **రచనలు** | : | పాతపాళీ, కొత్తపాళీ, దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు, పెళ్లిదాని పుట్టుపూర్వోత్తరాలు, రాలూ-రప్పలూ, ఇనుపకచ్చడాలు, సాహితీ మొర్మరాలు మొ॥ ఆయన రచనలు |




**ముఖ్యవిషయాలు :**

- తాపీ ధర్మారావు అభ్యుదయ రచయిత, పత్రికాసంపాదకుడు,
- చలన చిత్ర సంభాషణ రచయిత,
- దినపత్రికలో తొలిసారి వ్యావహారిక భాషను ప్రవేశపెట్టాడు.
- పద్య కవిత్వంలో మొదలుపెట్టి నాటికలు, నాటకాలు, నవలలు పరిశోధనా వ్యాసాలు రాశారు.
- సుబోధకమైన జనరంజక శైలిలో రచనలు చేశారు.

| | | |
|---|---|---|
| **అవార్డులు** | : | చేమకూర వేంకటకవి గారి విజయవిలాస ప్రబంధానికి రాసిన **"హృదయోల్లాస"** వ్యాఖ్యానానికి కేంద్ర **సాహిత్య అకాడమీ** పురస్కారం లభించింది. |
| **సమకాలీనులు** | : | పుట్టపర్తి నారాయణాచార్యులు, గుర్రం జాషువా, గురజాడ అప్పారావు, శ్రీశ్రీ వంటి గొప్పకవులు. |

## డా॥ ఎండ్లూరి సుధాకర్



| | | |
|---|---|---|
| **కవి** | : | డా॥ ఎండ్లూరి సుధాకర్ |
| **కాలం** | : | 21-01-1959 నుండి 28-01-2022, 20వ శతాబ్దం. |
| **జన్మస్థలం** | : | రావికుంటపల్లె గ్రామం కనిగిరి తాలుకా ప్రకాశం జిల్లా. |
| **తల్లిదండ్రులు** | : | శాంతాబాయి, ఎండ్లూరి దేవయ్య. |
| **విద్యాభ్యాసం** | : | జాషువా రచనలపై పి. హెచ్.డి చేశారు. |

Scanned with OKEN Scanner


**ఉద్యోగం** : పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం, కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఆధ్యాపకునిగా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, శాఖాధిపతిగా 30సం॥ పనిచేశారు.

**రచనలు** : వర్తమానం, మల్లెమొగ్గల గొడుగు, కొత్త గబ్బిలం **04-10-2024**, వర్గీకరణీయం, గోసంగి, నల్లద్రాక్షపందిరి, అటజనిగాంచె యాత్రాకవిత్వం, జాషువా సాహిత్యంపై విశ్లేషణ మొ॥

**బిరుదులు** : కవిరత్న, నవయుగ వచన కవితా చక్రవర్తి. **03-10-2024**

- **అనుభవం నేర్పిన పాఠమే నాకవిత్వం** అని తన కవితాగుణాల్ని ప్రకటించిన ఆధునిక కవి. **SA-30-06-2025**
- జాషువా పరిశోధన కేంద్రం తరపున సుమారు 20 గ్రంథాలకు సంపాదకత్వం వహించారు.

## జంధ్యాల పాపయ్యశాస్త్రి



- కరుణశ్రీ పేరు వినగానే ఘంటసాల గారు ఆర్ద్రంగా పాడిన **పుష్పవిలాపం** గుర్తుకొస్తుంది.
- పిన్నలకు, పెద్దలకు, పండిత పామరులకు అందరికీ అర్థమయ్యేలా కమ్మని కవిత్వాన్ని అందించిన సుకవి చూడామణి **జంధ్యాల**
- వీరి కలం పేరు – **కరుణశ్రీ.**
- గుంటూరు జిల్లా కొప్పర్రు వీరి జన్మస్థలం. **మహాలక్ష్మమ్మ, పరదేశయ్య** వీరి తల్లిదండ్రులు.
- గుంటూరు ఏ.సి కాలేజీలో అధ్యాపకులుగా పనిచేశారు.
- ఆరుద్ర, పుట్టపర్తి నారాయణాచార్యులు వీరికి సమకాలికులు.
- కవిగా, పండితులుగా, విమర్శకులుగా, వ్యాఖ్యాతగా, సంపాదకులుగా, బాలసాహిత్య కథకులుగా, బహుముఖ ప్రజ్ఞకు ప్రతీకగానిలిచారు.
- చిన్నవి, పెద్దవి 76 గ్రంథాలు రచించారు.
- **ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ, తెలుగు బాల శతకం** వీరికి తెలుగు సాహిత్యంలో విశేష కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టాయి.

## కొలకలూరి స్వరూప రాణి



**వృత్తి** : ఉపాధ్యాయిని

**కాలం** : 01.05.1943 నుండి 15. 10. 2022 వరకుజీవించారు.

**తల్లిదండ్రులు** : నడుకుర్తి వెంకటరత్న కవి, రత్న మరియాంబ

**స్వస్థలం** : గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, గోవాడ గ్రామం.

**గురువులు** : తల్లిదండ్రుల వద్ద సంగీత, సాహిత్య అధ్యయనం చేశారు.

**బిరుదు** : కవయిత్రీ తిలక

**విద్య** : విద్యాభ్యాసం గుంటూరులోని శారదా నికేతనంలో టీచర్ ట్రైనింగ్ స్కూలు, ఒంగోలులో జరిగింది.

**రచనలు** : మేమంతా భటులం, స్త్రీల సమస్యలు, పేదరికం, వరకట్నం, వైధవ్యం, సహగమనం నన్నయ, మహిళ, శివతాండవం, వాయునందన శతకం చంద్రగ్రహణం (కావ్యం)

- విష్ణుమార్గ దర్శకులం – అనే కవిత మొట్టమొదట కృష్ణా పత్రికలో వచన కవితగా ప్రచురితమైంది.

**ప్రత్యేకతలు :**

- సంప్రదాయ కవిత్వంలో ఆధునికత పండించిన కవయిత్రి. 10వ ఏటనే కవిత్వ రచన ప్రారంభం.
- ఈమె రచించిన చంద్రగ్రహణం తెలుగులో ప్రప్రథమ స్త్రీవాద కవిత్వంగా విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

## పి. సత్యవతి



**రచయిత్రి** : పి. సత్యవతి

**రచయిత్రి జన్మస్థలం** : గుంటూరు జిల్లా కొలకలూరు.

**రచనలు** :

**కథా సంపుటాలు** : సత్యవతి కథలు, ఇల్లలకగానే, మత్తునగరి, మెలకువ, రాగభూపాలం మొ॥

Scanned with OKEN Scanner


నవలలు : పడుచుదనం, రైలుబండి, గొడుగు, ఆతప్పు సీదికాడు

పురస్కారాలు : చాసోస్ఫూర్తి పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ విశిష్టపురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కళారత్న ఉగాది పురస్కారం.

విశేషాలు :

- ఈమె ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేసి పదవీవిరమణ చేశారు.
- ఉర్దూ రచయిత్రి 'ఇస్మత్ చుగ్తాయ్' కథలను తెలుగు అనువాదం చేశారు. **16-10-2024**
- ఈమె కథలు, నవలలు, సాహిత్య సమీక్ష వ్యాసాలు రాశారు. ఏ ప్రక్రియలో రాసినా స్త్రీ జీవితమే ప్రధానంగా 70 కథలు, రచనలు చేశారు.
- ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ. పట్టభద్రులయ్యారు.

## తనికెళ్ల భరణి



పూర్తి పేరు : తనికెళ్ళ దశ భరణి శేష ప్రసాద్.

జన్మస్థలం : హైదరాబాద్

అమ్మమ్మగారి ఊరు : పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జగన్నాథపురం

తలిదండ్రులు : లక్ష్మీ నరసమ్మ –రామలింగేశ్వర రావు.

రచనలు :

కవితా సంపుటులు : అగ్గిపుల్ల ఆత్మహత్య, నక్షత్ర దర్శనం, పరికిణ

నాటకాలు : అద్దె కొంప, చల్ చల్ గుర్రం, కొక్కొ రోకో, గార్దభాండం, గో గ్రహణం **TET-I-2024**

భక్తి గీతాలు : శభాష్ రా శంకర, ఆట గదరాశివ మకుటంతో రాసాడు. **TET-I-2024**

- ఈయన రచయిత మాత్రమే కాదు నటుడు, గాయకుడు కూడా.
- మిథునం సినిమాకు దర్శకునిగా విశేష ప్రతిభ ప్రదర్శించిన తనికెళ్ల భరణి గారు సుమారు 750 పైగా సినిమాలలో నటించారు.
- తన అద్భుతమైన నటనతో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.
- 52 పైగా సినిమాలకు సంభాషణలు రాశారు.

అవార్డులు :

- నంది, ఫిలింఫేర్ వంటి ఎన్నో అవార్డులు పొందిన వీరు ప్రముఖ నటుడుగా సినిమా రంగంలోకొనసాగుతున్నారు.

## శ్రీమతి పింగళి బాలాదేవి



రచయిత్రి : శ్రీమతి పింగళి బాలాదేవి

కాలం : 20వ శతాబ్దం.

జన్మస్థలం : ఈమె తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం తాలూకాలోని కాట్రావులపల్లె గ్రామం

తల్లిదండ్రులు : భట్టిప్రోలు కృష్ణమూర్తి, వేల్పూరి సుభద్రాదేవి దంపతులకు 18-6-1946న జన్మించిరి.

రచనలు :

నవలలు : 'ఒక చీకటి – ఒక వెన్నెల', 'పొగ మంచులో సూర్యోదయం' **SA-29-06-2025**

కథాసంపుటి : 'నాన్నకు రాయని ఉత్తరం', **17-10-2024**

కవితాసంపుటాలు : 'కుసుమ కోమలి', 'ప్రశ్న', 'గాజు బొమ్మలు', 'గృహప్రవేశం' **SA-29-06-2025**

- తండ్రి నుంచి వారసత్వంగా రచనా వ్యాసంగాన్ని అలవరచుకొని అనేక భాషల్లో రచనలు చేశారు.
- మహిళా సాధికారత, స్వాతంత్ర్యం, చదువు, కుటుంబ విలువలు ఇతివృత్తాలుగా రచనలు సాగించారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఈమె అధ్యాపక వృత్తిలో రాణించారు.
- 'ప్రియమైన నాన్నకు' అనే మా పాఠ్యభాగాన్ని రచయిత్రి శ్రీమతి పింగళి బాలాదేవి రచించిరి. ఇది ఆమె రచించిన 'తెలుగుకథా పారిజాతాలు' అనే గ్రంథం నుండిగ్రహింపబడింది.

Scanned with OKEN Scanner

## ఆశావాది ప్రకాశరావు



రచయిత : ఆశావాది ప్రకాశరావు

బిరుదు : పద్మశ్రీ

తల్లిదండ్రులు : కుళ్ళాయమ్మ, పక్కీరప్పలు

స్వస్థలం : అనంతపురము జిల్లా, శింగనమల మండలం, కొరివిపల్లి గ్రామం.

రచనలు : పుష్పాంజలి, అంతరంగ తరంగాలు, లోకలీలా సూక్తము, అవధానచాటువులు, అవధాన దీపిక, అవధాన కౌముది, అవధాన వసంతము, అవధాన కళాతోరణము, ప్రత్యూష పవనాలు.

విశేషాలు : అవధాని, విమర్శకుడు, పరిశోధకుడు, అనువాదకుడుగా గుర్తింపు పొందాడు.

- భారత ప్రభుత్వం 2021 లోపద్మశ్రీతో సత్కరించింది. **04-10-2024**
- పద్యం కమ్మగా పాడునాడు, పద్య విద్యను కాపాడువాడు, పద్యద్వేషనలతోరాపాడువాడు. అంటూ డా॥ సినారె గారిచే కొనియాడబడ్డాడు.
- 19వ ఏట ఆరంభించిన అవధానం 26 వసంతాలు నిరాఘాటంగా కొనసాగించి సుమారు 171 అవధానాలు చేశారు.

## శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ

స్వగ్రామం : పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు.

తల్లిదండ్రులు : ప్రముఖ సంఘ సేవకురాలు నాళం సుశీలమ్మ, ప్రముఖ పాత్రికేయులు నాళం కృష్ణారావు దంపతులు.

చదువు : ఉభయ భాషా ప్రవీణ (ఆంధ్రా యూనివర్శిటి) 1935లో

రచనలు : మన సాహితి– మధురభారతి (గేయాలు), ఆంధ్రుల కీర్తన వ్మాయసేవ, ఆంధ్ర కవయిత్రులు, అఖిల భారతకవయిత్రులు, హంస విజయం, అభిజ్ఞాన శాకుంతలం, జాతిపిత, ఒక చిన్న దివ్వె, నా తెలుగు మాంచాల, ఆజ్ఞ, కిరీటధారణి,



- భారతదేశ చరిత్ర కొన్ని గుణపాఠములు మొదలైన గ్రంథాలు,
- సరస్వతీ సామ్రాజ్య వైభవం (ఏకాంకిక),
- సాహితీ రుద్రమ (ఆత్మ చరిత్ర),
- కాంతి శిఖరాలు (భక్తి గీతాలు),
- అమృతవల్లి, చీకటి రాజ్యం మొ॥ నవలలు వ్రాశారు.

విశేషాలు : ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఉభయ భాషా ప్రవీణ పట్టాను పొందారు.

- ఏ దేశమేగినా అను పాఠ్యాంశం ఆమె రచించిన **"నా విదేశీ పర్యటన అనుభవాలు"** లోనిది.

## శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

స్వగ్రామం : తూర్పుగోదావరి జిల్లా 'పొలమూరు.

తల్లిదండ్రులు : మహాలక్ష్మి సోదెమ్మ, లక్ష్మీపతి సోమయాజులు

కాలం : 23.04.1891 నుండి 25.02.1961 వరకు. (20వ శతాబ్దం)



రచనలు :

కథలు : వడ్ల గింజలు, మార్గదర్శి, పుల్లంపేట జరీ చీర, వీరపూజ,గులాబీ అత్తరు, కీలెరిగిన వాత మొ॥ 75 కథలు,

నవలలు : మిథునానురాగం, శ్మశాన వాటిక మొదలైన నవలలు

నాటకాలు : ప్రేమపాశం, రాజరాజు, రక్షాబంధనం మొదలైన నాటకాలు

- ఆయుర్వేద యోగముక్తావళి వంటి వైద్యశాస్త్ర గ్రంథాలు వ్రాశారు

ప్రత్యేకతలు : ఎన్నో అవధానాలు చేశారు.

- 1956లో కనకాభిషేకం పొందారు.

Scanned with OKEN Scanner

- "శ్రీపాద వారి వచనము" తెలుగువారికి, తెలుగుతనానికి "నారాయణ కవచము" అని మల్లాది రామకృష్ణశాస్త్రిగారి చేత కీర్తించబడ్డారు.
- నా చదువు పాఠ్యభాగం శ్రీపాద వారి 'అనుభవాలు -జ్ఞాపకాలు' లోనిది.



## కొండెపోగు బి. డేవిడ్ లివింగ్‌స్టన్ **04-10-2024**

**జన్మస్థలం** : ప్రకాశం జిల్లా, మార్కాపురం.

**తల్లిదండ్రులు** : సుందర ప్రకాశరావు, రూతమ్మ దంపతులు

**ఉద్యోగం** : జీవశాస్త్ర అధ్యాపకులు

**రచనలు** : దీపాలు, అరణ్యంలో కేక, దగ్ధదృశ్యం, ఆకుపచ్చ శోకం మొదలైన కవితా సంపుటాలు కుర్చీ చెప్పిన చర్చీ **(కథలు)** అపూర్వయానం **(నవల)** విశ్వధర్మం – **ఆధ్యాత్మిక వ్యాసాలు** రచించారు.

**ప్రత్యేకత** : భావాలలో బలం కవిత్వంలో సరళత్వం ఉంటుంది. పర్యావరణ ఇతివృత్తంగా వచన కవితలు వ్రాయటంలో దిట్ట మానవ తప్పిదాలను విమర్శిస్తూ బాధ్యతలనుగుర్తుచేస్తూ దిశానిర్దేశం చేయడానికి చిన్న చిన్న పదాలతో స్పష్టమైన భావాన్ని తన కవిత్వంలో వ్యక్తీకరిస్తారు.

- ఆకుపచ్చ అను పాఠ్యభాగం ఆకుపచ్చ శోకం కవితా సంకలనంలోనిది.
- 'తోటకు వీడ్కోలు' పేరిట తోటను అమ్మి తన ఊరిలోని, తోటలో తాను చేసిన పనులను మళ్ళీ చేయలేననే బాధను వివరించిన కవి – భగ్వాన్

1. **నన్నయ :** ఆదికవి బిరుదు అనే బిరుదు కలదు. రాజరాజ నరేంద్రుని ఆస్థాన కవి. 11వ శతాబ్దానికి చెందినవాడు.
2. **తిక్కన :** మహాభారతంలోని 15 పర్వాలు రచించారు. తిక్కన మనమసిద్ధి ఆస్థానకవి 13వ శతాబ్దానికి చెందినవాడు. కవిబ్రహ్మ ఉభయ కవి మిత్రుడనే బిరుదులు కలవు.
3. **పోతన :** 15వ శతాబ్దానికి చెందినవాడు. సహజ పండితుడనే బిరుదు కలవాడు. భోగినీ దండకం, నారాయణ శతకమనే రచనలు చేశాడు. ప్రజాకవి అనే బిరుదు కలదు. **TET-II-2024**
4. **కందుకూరి రుద్రకవి :** నిరంకుశోపాఖ్యానం, సుగ్రీవ విజయమనే యక్షగానాలు రచించాడు. 16వ శతాబ్దానికి చెందినకవి.
5. **విశ్వనాథ సత్యనారాయణ :** వీరు 10-9-1895 కృష్ణాజిల్లా నందమూరులో జన్మించారు.

   **తల్లిదండ్రులు :** పార్వతి, శోభనాద్రి

   **గురువు :** చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి

   **వృత్తి :** అధ్యాపకవృత్తి

   **బిరుదు :** కవి సామ్రాట్

   **రచనలు :** వేయిపడగలు, శ్రీమద్రామాయణ కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు, ఏకవీర కోకిలమ్మ పెళ్లి.

Scanned with OKEN Scanner

# 8వ తరగతి

## శ్రీ కొండేపూడి లక్ష్మీనారాయణ



- ఆధునిక కవులలో పేరొందిన శ్రీ కొండేపూడి లక్ష్మీనారాయణ పశ్చిమ గోదావరి జిల్లాలోని బొండాడ గ్రామంలో జన్మించారు.
- వీరు "స్మృతులు– గేయాలు, పాడరా ఓ తెలుగు వాడా!" అనే గేయ సంపుటాలను రచించారు.
- ఆంధ్రవైభవం అను పాఠ్యభాగం "పాడరా ఓ తెలుగు వాడా!" అనే గేయ సంపుటి నుండి స్వీకరించబడింది.

## పవని నిర్మల ప్రభావతి



- పవని నిర్మల ప్రభావతి గారు ప్రకాశం జిల్లా ఒంగోలులో జన్మించారు.
- వెంకట నరసింహారావు, సరస్వతమ్మ వీరి తల్లిదండ్రులు.
- భర్త పేరు – శ్రీధర రావు.
- ఈమె చదివింది పదో తరగతే అయినా చేయి తిరిగిన రచయిత్రి.
- అనాథ, ఎదలో ముల్లు, స్త్రీ, నాగరికత నవ్వుతోంది మొదలైన ఏడు సుప్రసిద్ధ కథా సంపుటాలును రాసింది.
- ఉదయ కిరణాలు, శాపగ్రస్తులు, రాలిన పూలు మొదలైన 17 నవలలు ఈమె కలం నుండి జాలువారాయి.
- మాతృభూమి అను పాఠం కథానిలయం నుండి గ్రహించబడింది.

## బులుసు వేంకట రమణయ్య



- బులుసు వేంకట రమణయ్య గారు విజయనగరం జిల్లాలోని రామతీర్థంలో జన్మించారు.
- రావ్ అన్న కలం పేరుతో రచనలు చేశారు. 06-10-2024 అప్పటి ముచ్చటలు, గజపతి రాజుల సాహిత్య పోషణ, గజపతుల నాటి గాథలు, దీపకళికలు, పదహారు రాత్రులు (కథా సంకలనం) రచించారు.
- చిన్నయసూరి బాలవ్యాకరణానికి టీక రాశారు. 1950సం॥లో 'నా ఉత్తరదేశ యాత్ర' అనే పేరుతో యాత్రా రచన చేశారు.
- వీరు రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కారం పొందారు.
- నాయాత్ర అను పాఠం 'నా ఉత్తర భారతదేశ యాత్ర' నుండి స్వీకరించబడింది.

## గుఱ్ఱం జాషువా



- తల్లిదండ్రులు : వీరయ్య, లింగమ్మ
- గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు.
- ఈయన రచనలు గబ్బిలం, పిరదౌసి, ముంతాజ్ మహల్, కాందిశీకుడు, బాపూజీ, నేతాజీ, నాగార్జున సాగర్, ముసాఫరులు మొదలైనవి.
- బిరుదులు : కవి కోకిల, కవితా విశారద, కవి దిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి, మధురశ్రీనాథ, విశ్వ కవిసమ్రాట్
- సత్యహరిశ్చంద్ర నాటకంలో ఈయన రాసిన పద్యాలు వినని తెలుగువారుండరు. అంటే అతిశయోక్తి కాదు.
- సందేశం అను పాఠ్యాంశం గబ్బిలం నుండి స్వీకరించబడింది,

## సింగమనేని నారాయణగారు



- కథా రచయిత సింగమనేని నారాయణ గారు అనంతపురం జిల్లా బండమీద పల్లెలో జన్మించారు.
- తల్లిదండ్రులు : సంజమ్మ, రామప్పలు
- కథా సంపుటాలు: సీమకథలు, జూదం, అనంతం, సింగమనేని కథలు
- వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి కళారత్న', తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్య పురస్కారాలు లభించాయి.



Scanned with OKEN Scanner

- పయనం అను పాఠం సింగమనేని నారాయణ రచించిన 'అనంతం' అనే కథల సంపుటిలోనిది.



## దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

- కాలం : 01-11-1887 - 24-02-1980
- జన్మస్థలం : తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం సమీప గ్రామం చంద్రపాలెం.
- బిరుదులు : భావకవి, ఆంధ్రా షెల్లీ... కళాప్రపూర్ణ (1975), పద్మభూషణ్ (1976), కేంద్ర సాహిత్య పురస్కారం(1978).
- రచనలు : కృష్ణపక్షం, ఊర్వశి, పుష్పలావికలు, అమృతవీణ, బహుకాల దర్శనం, కృష్ణశాస్త్రి వ్యాసావళి,

**ఇతర విశేషాలు :**

- మంగళకాహాళి పేరుతో దేశభక్తి గేయాలు రాశాడు.
- భావకవితకు ప్రతినిధిగా తెలుగులో గొప్ప పేరు సంపాదించారు.
- ఆణిముత్యాల వంటి సినిమా పాటలు రాశారు.



## షేక్ ఖాజాహుస్సేన్

07-10-2024

- కలం పేరు : దేవిప్రియ
- కాలం : 15.08.1949 - 21.11.2020
- తల్లిదండ్రులు : షేక్ ఇమాంబీ, షేక్ హుస్సేన్ సాహేబ్
- బిరుదులు : కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం.
- ఇతర రచనలు : అమ్మచెట్టు, సమాజానంద స్వామి, గరీబ్ గీతాలు, నీటిపుట్ట, తుఫాను, తుమ్మెద, అరణ్యపురాణం. గాలిరంగు
- ఇతర విశేషాలు : కవి, రచయిత, పాత్రికేయులు.
- చిరమాలిన్యం అను పాఠ్యభాగం 'గాలిరంగు' అనే కవితా సంపుటిలోనిది.

## ఆచార్య మామిడిపూడి వేంకట రంగయ్య

**పేరు** : ఆచార్య మామిడిపూడి వేంకట రంగయ్య
**కాలం** : 1889-1981
**పుట్టిన ఊరు** : నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా పురిణి గ్రామం
**తల్లిదండ్రులు** : వేంకటేశాచార్యులు, నరసమ్మ
**ప్రత్యేకతలు** : రచయిత, రాజనీతి శాస్త్రవేత్త
**రచనలు** : మారుతున్న సమాజం నా జ్ఞాపకాలు. 19-10-2024
**ఇతర విశేషాలు** : కాకినాడలోని పిఠాపురం రాజావారి కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా, విజయనగరం మహారాజా కళాశాలలో ఆర్థిక, రాజకీయ శాస్త్ర అధ్యాపకులుగా పనిచేశారు. సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ నిర్మాణ సంపాదక వర్గానికి అధ్యక్షులు.



మామిడిపూడి వెంకట రంగయ్య తల్లిదండ్రులు - నరసమ్మ, వేంకటేశాచార్యులు

'ఎన్నవ యేట మామిడిపూడి వారి విద్యాభ్యాసం వీధి బడిలో మొదలయ్యింది - అయిదవయేట

ఎవరి గురుత్వ శిక్షణలో మామిడిపూడి వారు చదువు నేర్చుకున్నారు - శిరోభూషణం రాఘవాచార్యులు సమక్షంలో

1894 కాలం నాటి విద్యా పరిస్థితులు ఎలా ఉండేవి - ఖాళీ ప్రదేశాల్లో వీధి బడులుండేవి

మామిడి పూడి వేంకటరంగయ్య గారి జన్మదినం - జనవరి 8 (సర్వధారి సం॥ పుష్య శుద్ధసప్తమి)

మామిడి పూడి వేంకటరంగయ్య గారికి శిరోభూషణం - రాఘవాచార్యులు అయ్యావారు.

పద్మ భూషణ్ పురస్కారం పొందాడు.

Scanned with OKEN Scanner

## పైడి తెరేష్ బాబు



- పేరు : పైడి తెరేష్ బాబు
- కాలం : 3-11-1963 నుండి 29-09-2014 వరకు
- జన్మస్థలం : ప్రకాశం జిల్లా ఒంగోలు,
- తల్లిదండ్రులు : పైడి సుబ్బమ్మ, శాంతయ్య,
- రచనలు : అల్పపీడనం, మహాసముద్రం
- గుర్తింపు : కవి, గాయకులు, సాహితీవేత్త.
- ప్రత్యేకతలు : ఆకాశవాణిలో వ్యాఖ్యాతగా తన బాణీ వినిపించారు.

## వేటూరి ప్రభాకర శాస్త్రి



- కాలం : 1888 నుండి 1950 వరకు
- తల్లిదండ్రులు : శేషమ్మ, సుందరశాస్త్రి
- జన్మస్థలం : కృష్ణా జిల్లా, పెదకళ్ళేపల్లి
- రచనలు : చాటుపద్య మణిమంజరి,
- ప్రత్యేకతలు : కవి, నాటకకర్త, దేశ చరిత్రను, భాషా సాహిత్యాలను పరిశోధించి, అమూల్యమైన వ్యాసాల నందించిన గొప్ప పరిశోధకులు.

## కడప వెంకట సుబ్బన్న

- కాలం : 1929 నుండి 2017 వరకు
- తల్లిదండ్రులు : రంగమ్మ, చెన్నప్ప
- జన్మస్థలం : కడప జిల్లా, ప్రొద్దుటూరు.
- రచనలు : శతావధాన ప్రబంధం త్రిపుటి
- ప్రత్యేకతలు : సరస్వతీపుత్ర, అవధాని పితామహ బిరుదులు గలవారు. అనేక అవధానాలు చేశారు.

## తిక్కన సోమయాజి

SGT 02-07-2025

- కాలం : 13వ శతాబ్దం. నెల్లూరును పాలించిన మనుమసిద్ధి ఆస్థానంలో మంత్రి / కవి.
- రచనలు : శ్రీమదాంధ్ర మహాభారతం విరాటపర్వం (4) నుండి స్వర్గారోహణ పర్వం (18) వరకు (15 పర్వాలు), నిర్వచనోత్తర రామాయణం.
- బిరుదులు : కవిబ్రహ్మ, ఉభయ కవి మిత్రుడు
- ప్రత్యేకతలు : నాటకీయశైలి, కంద పద్య రచనలో ప్రసిద్ధులు. హరిహరనాథతత్వ ప్రతిపాదకులు.



Scanned with OKEN Scanner

# 7వ తరగతి

## రావినూతల ప్రేమకిశోర్



- రావినూతల ప్రేమకిశోర్ నటుడు, నాటికా రచయిత.
- 01.08.1965లో ప్రకాశం జిల్లాలోని కొండపి గ్రామంలో జన్మించారు.
- మరియమ్మ, అంకయ్యలు వీరి తల్లిదండ్రులు.
- నిశి, రెక్కల పుడమి, ఇంకుచుక్క, నిశ్శబ్ద గాయం, టామి, కల్లం దిబ్బ మొ॥ రచనలు చేశారు.
- రాష్ట్ర, రాష్ట్రేతర బహుమతులు, అవార్డులు, ప్రశంసలందుకున్నారు. తన 54వ యేట 07.10.2019న పరమపదించారు.

## కలువకొలను సదానంద



- కలువకొలను సదానంద జన్మస్థలం చిత్తూరు జిల్లాలోని పాకాలలో జన్మించారు.
- 1992లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు.
- పిల్లలకథలు, శివానందలహరి, విందుభోజనం, చల్లనితల్లి, నీతికథా మంజరి, తుస్సన్న మహిమలు, పరాగభూమి మొదలైన బాలసాహిత్యం వీరి కలం నుండి వెలువడింది.
- 'బంగారు నడచిన బాట' నవలకు 1966లో కేంద్రప్రభుత్వ విద్యాశాఖ బహుమతి వచ్చింది. **SA-30-06-2025**
- 'నవ్వే పెదవులు – ఏడ్చే కళ్ళు' కథా సంపుటికి 1976లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డు వచ్చింది. **SA-30-06-2025**
- 'అడవి తల్లి' పిల్లల నవలకు 2010 లో కేంద్రసాహిత్య బాలసాహితీ అవార్డు లభించింది. **SA-30-06-2025**
- సదానంద 22-2-1939 నుండి 25-8-2020 మధ్య జీవించారు.

## తాళ్ళపాక అన్నమాచార్యులు



- పదకవితా పితామహుడుగా పేరుగాంచిన తాళ్ళపాక అన్నమాచార్యులు **TET-II-2024** 15వ శతాబ్దికి చెంది వాగ్గేయకారుడు.
- తల్లి లక్కమాంబ తండ్రి నారాయణసూరి. తిరుమల శ్రీ వేంకటేశ్వరుని మీద ముప్పైరెండు వేల సంకీర్తనలను రచించి, గానం చేశాడు.
- రచనలు : పన్నెండు శతకాలు, వేంకటాచల మాహాత్మ్యం, సంకీర్తన లక్షణం. ద్విపద రామాయణం, శృంగార మంజరి మొదలైన గ్రంథాలను రచించాడు. **20-10-2024**
- ఈ రచనలన్నీ తన ఇష్టదైవమైన శ్రీవేంకటేశ్వర స్వామికి అంకితం చేశాడు. **TET-II-2024**
- ఇప్పటికీ లక్షలాది మంది అన్నమాచార్య సంకీర్తనలను గానం చేస్తున్నారు.
- ప్రతి సంవత్సరం మే 9న జయంతిని, ఫిబ్రవరి 23న వర్ధంతిని జరుపుతున్నారు.
- జన్మస్థలం: కడప జిల్లాలోని తాళ్ళపాక. (కాలం : 09.05.1408 – 23.02.1503)

## త్రిపురనేని గోపీచంద్



- త్రిపురనేని గోపీచంద్ 08.09.1910లో కృష్ణాజిల్లా అంగలూరు గ్రామంలో జన్మించారు.
- తల్లిదండ్రులు పున్నమాంబ, రామస్వామి.
- **రచనలు** : ధర్మవడ్డీ, మమకారం, తండ్రులు –కొడుకులు' మాకూ ఉన్నాయి స్వగతాలు, పోస్టు చేయని ఉత్తరాలు, అసమర్థుని జీవనయాత్ర, పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా' ముఖ్యమైనవి.
- వీటిలో 'పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా' నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.
- గోపీచంద్ 02.11.1962లో స్వర్గస్థులయ్యారు.

Scanned with OKEN Scanner

## వావిలి బంగారమ్మ

- తూర్పుగోదావరి జిల్లా మోదేకుర్రులో 1897లో జన్మించారు.
- వీరిది కొంపెల్ల వారి పండిత కుటుంబం కనుక కవిత్వం ఉగ్గుపాలతో వచ్చింది.
- 1930లో ముద్దుకృష్ణ 'వైతాళికులు' ద్వారా ఈమె కవితలు వెలుగులోకి వచ్చాయి.
- 1958లో 42 కవితలతో 'కాంచన విపంచి' పేరుతో సంకలనం చేశారు.
- అవి భారతి, ఉదయిని, జ్వాల ఆంధ్రపత్రికలలో ప్రచురితమైనవి.
- ఈమె రాసిన శతకం – హితోక్తి శతకం **05-10-2024**

ప్రత్యేకత :

- ఈమె కవితలలో సరళత, స్పష్టత, లయాత్మకత కన్పిస్తాయి.
- భావ కవిత్వంలో స్మృతి కవిత్వం ఒకటి.
- తన సోదరుడు కొంపెల్ల జనార్ధనరావును స్మరిస్తూ స్మృతి కవిత్వం వ్రాసింది. ఈమె 1970లో కాలం చేశారు.

## బోనం నాగభూషణం



- జననం : విజయనగరం జిల్లాలోని మేరంగి గ్రామంలో 1.7.1938న జన్మించారు.
- వృత్తి : ఉపాధ్యాయులు
- ప్రవృత్తి : రచనలు చేయడం
- రచనలు : భూషణం కథలు, ఏదసత్యం – ఏదసత్యం కొండగాలి, అడవంటుకుంది, కొత్తగాలి కథాసంకలనం మొదలైనవి.
- ప్రత్యేకతలు : వీరి తొలి కథ చిత్రగుప్త పత్రికలో ప్రచురితమైంది.
- కలం పేర్లు : శూలపాణి, భూషణం **08-10-2024**
- 21.5.1999న స్వర్గస్తులయ్యారు.

## రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ



- **తల్లిదండ్రులు** : అలివేలు మంగమ్మ, కృష్ణమాచార్యులు గార్లు
- **జననం** : అనంతపురం జిల్లా, కంబదూరు మండలం, రాళ్లపల్లి గ్రామంలో 23.11893న జన్మించారు.
- **రచనలు** : సారస్వతాలోకము, అన్నమాచార్య కృతుల స్వరకల్పన, వేమనపై విమర్శనా గ్రంథం, నిగమశర్మ అక్క, నాచన సోముని నవీన గుణములు, రాయలనాటి రసికత మొదలైనవి ప్రసిద్ధ రచనలు.
- **బిరుదులు** : గానకళా సింధు, సంగీత కళారత్న, కేంద్ర సంగీత నాటక అకాడమీ నుండి 1970లో ఫెలోషిప్, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. **SA-29-06-2025** **01-07**
- **ప్రత్యేకతలు** : రాయలసీమ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయే **పెనుగొండ పాట** రచించారు. **TGT 06-06-2025** తండ్రి గారి వద్ద సంస్కృతం, తెలుగు, కన్నడ భాషలు నేర్చుకొన్నారు. తల్లిగారు సంగీత గురువులు, ఆమె వద్ద సంస్కృతం, తెలుగు, తమిళం, కన్నడ భాషలలో కీర్తనలు, పాటలు నేర్చుకొన్నారు. మేనమామ ప్రోత్సాహంతో ఫిడేలు కూడా నేర్చుకొన్నారు.

Scanned with OKEN Scanner

# 6వ తరగతి


## బాడిగ వెంకట నరసింహారావు

- కాలం : 1913–1994
- జన్మస్థలం : కౌతరం, కృష్ణాజిల్లా
- ప్రసిద్ధి : అనార్కలి నరసింహారావుగా, బాలబంధుగా ప్రసిద్ధులు **16-10-2024**
- రచనలు : బాలరసాలు, పాలబడి పాటలు, ఆవు–హరిశ్చంద్ర, బాలతనం, చిన్నారిలోకం, పూలబాలలు, ఋతువాణి వంటి 17 పిల్లల పుస్తకాలు.
- బాలసాహిత్యాన్ని ఉద్యమస్ఫూర్తితో వ్యాప్తి చేయడం తన జీవిత ధ్యేయంగా పెట్టుకున్నారు.
- వింజమూరి లక్ష్మీనరసింహరావు రాసిన **అనార్కలి నాటకంలో** అనార్కలి పాత్ర ధరించి **'అనార్కలి నరసింహారావు'** గా ప్రసిద్ధి




## సత్యం శంకరమంచి

- కాలం : 1937–1987
- జన్మస్థలం : అమరావతి, గుంటూరు జిల్లా
- రచనలు : అమరావతి కథలు, కార్తీకదీపాలు (కథా సంపుటాలు), రేపటిదారి, సీత స్వగతాలు, ఆఖరి ప్రేమలేఖ, ఎడారిలో కలువపూలు (నవలలు) హరహర మహాదేవ (నాటకం)
- పురస్కారాలు : 1979లో అమరావతి కథలకు, రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారం.
  - దిన, వార పత్రికలలో అనేక వ్యాసాలు రాశారు.



## గరిమెళ్ళ సత్యనారాయణ

- కాలం : 1893 – 1952
- జన్మస్థలం : గోనెపాడు, నరసన్నపేట తాలూకా, శ్రీకాకుళం (జిల్లా)
- రచనలు : స్వరాజ్య గీతములు (1921), హరిజనుల పాటలు (1923) ఖండ కావ్యాలు (1926), భక్తి గీతాలు, బాల గీతాలు
- గేయాలు : దండాలు దండాలు భారతమాత ... మాకొద్దీ తెల్లదొరతనము
- దేశభక్తి కవితలు రాసి జైలు శిక్ష అనుభవించిన వారిలో మొదటివారు గరిమెళ్ళ సత్యనారాయణ.



## కందుకూరి వీరేశలింగం

- కవి : కందుకూరి వీరేశలింగం
- కాలం : 1848 – 1919
- జన్మస్థలం : రాజమండ్రి
- రచనలు : రాజశేఖరచరిత్రము, సత్యరాజా పూర్వదేశ యాత్రలు, హాస్య సంజీవని, సతీహిత బోధిని, ఆంధ్రకవుల చరిత్ర
- బిరుదులు : గద్య తిక్కన **13-10-2024** **01-07-2025**
- కందుకూరి సంఘ సంస్కర్త, నవయుగ వైతాళికులు, విద్యావేత్త.
- కందుకూరి వీరేశలింగం గారి జయంతిని ఆంధ్ర నాటకరంగ దినోత్సవంగా జరుపుతారు. **TGT 06-06-2025**



Scanned with OKEN Scanner

## చిలుకూరి దేవపుత్ర




- కాలం : 24.4.1952 – 18.10.2016
- జన్మస్థలం : అనంతపురం జిల్లా, కాల్వపల్లె **(కాలువపల్లి)**
- రచనలు : **కథా సంపుటాలు:** 1.ఏకాకి నౌకచప్పుడు, 2. చివరి మనుషులు, 3. బందీ, 4. వంకర టింకర, 5. ఆరు గ్లాసులు
- నవలలు : 1. అద్దంలో చందమామ, 2. పంచమం
- 1996లో **ఆటా** (అమెరికా తెలుగు అసోసియేషన్) వారి నవలల పోటీలో తృతీయ బహుమతి పొందిన చిలుకూరివారి రచన – **పంచమం**
- 2000 సం॥లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ధర్మనిధి పురస్కారం లభించింది.
- 2001లో చా.సో. స్ఫూర్తి సాహితీ సత్కారం పొందారు.
- ఆంధ్రప్రదేశ్ గు్రం జాషువా పురస్కారం లభించింది.



## కుసుమ ధర్మన్న 09-10-2024

- కాలం : 1900 – 1946
- జన్మస్థలం : రాజమహేంద్రవరంలోని లక్ష్మీవారపుపేట
- తల్లిదండ్రులు: కుసుమ నాగమ్మ, వీరస్వామి
- రచనలు : **1.** నిమ్నజాతి ముక్తి తరంగిణి, **2.** నల్లదొరతనం, **3.** హరిజన శతకం **4.** మాకొద్దీ నల్లదొరతనం, **5.** మద్యపాన నిషేధం, **6.** అసుర పురాణం (పద్యకావ్యం) **7.** అంటరానివాళ్ళం **TGT 06-06-2025**
- దళిత వర్గం నుంచి అతికష్టం మీద చదువుకుని పైకొచ్చి, తిరిగి ఆ చదువును తన జాతి మేలుకోసం వెచ్చించిన అతికొద్దిమంది దళిత విద్యావంతుల్లో ఒకరు – **కుసుమ ధర్మన్న**
- చదువుకున్న రోజుల్లోనే సంఘసంస్కరణ అభిలాష కలిగి కందుకూరి వీరేశలింగం చేత ప్రభావితం అయ్యారు.
- భారతరత్న డా॥ బాబాసాహెబ్ **అంబేద్కర్** ద్వారా స్ఫూర్తి పొంది అంటరానితనాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో తపించిన తొలితరం తొలిదళిత కవి – **కుసుమ ధర్మన్న**

## గుడిపాటి వెంకటచలం



కాలం : 18.5.1894–04.05.1979

- తెలుగు వచనాన్ని సానబట్టిన రచయిత – **చలం**
- స్త్రీ స్వేచ్ఛ గురించి, సమానత్వాన్ని గురించి పరితపించిన రచయిత – **చలం**
- ఉపాధ్యాయుడిగా, పాఠశాలల పర్యవేక్షకుడిగా తాను గమనించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని 'బిడ్డల శిక్షణ' అనే పుస్తకాన్ని రాసిన కవి – **చలం**
- విద్యను, పెంపకాన్ని మేళవించవలసిన అవసరాన్ని గుర్తించిన అరుదైన పిల్లల ప్రేమికుడు – **చలం**
- "ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో..." కవిత అనువాద రచయిత – **చలం**
- "ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో... " కవిత ఈ రచనలోనిది – **గీతాంజలి**
- "ఆ స్వేచ్ఛా స్వర్గానికి, తండ్రీ, నా దేశాన్ని మేల్కొలుపు" అన్న రచయిత ఎవరు – **చలం.**
- ఎక్కడ సత్యాంతరాళంలోంచి పలుకులు బైలు వెడలతాయో అన్న కవి ఎవరు – **చలం**


Scanned with OKEN Scanner

## ఆతుక్కూరి మొల్ల




- కాలం : 16వ శతాబ్దం
- జన్మస్థలం : కడపజిల్లా, గోపవరం
- రచన : మొల్ల రామాయణం
- ఈమె రామభక్త కవయిత్రి.
- మొల్ల రామాయణంలో గద్య, పద్యాల సంఖ్య – **871** TGT 06-06-2025
- స్త్రీ విద్యకు దూరంగా ఉన్న రోజుల్లో మొల్ల రామాయాణాన్ని చక్కని పదాలతో, సరళంగా రమణీయంగా రాశారు.
- తెలుగు సాహితీవనంలో పద్యాలనే మల్లెల పరిమళాలను వెదజల్లి చిరకీర్తిని మూట గట్టుకున్న కవయిత్రి మొల్ల.

## రావూరి భరద్వాజ



- **కాలం** : 5.07.1927 – 18.10.2013
- **జన్మస్థలం** : గుంటూరు జిల్లా, తాడికొండ
- **రచనలు** : విమల (తొలికథ)
- **కథా సంపుటాలు** : అపరిచితులు, కథా సాగరము (37 కథా సంపుటాలు)
- **పిల్లల కథలు** : ఉడుతమ్మ ఉపదేశం, కీలుగుర్రం వంటి 43 పిల్లల కథలు SGT 19-06-2025
- **నవలలు** : కరిమ్రింగిన వెలగపండు, జలప్రళయం, పాకుడు రాళ్ళు (17 నవలలు) SGT 19-06-2025
- **పాత్రలు** : బసవయ్య, లింగమయ్య
- వీరు రాసిన పాకుడు రాళ్ళు నవలకు 2012లో జ్ఞానపీఠ పురస్కారం లభించింది.
- కళాప్రపూర్ణ (ఎ.పి. ఆంధ్రప్రదేశ్), కేంద్రసాహిత్య అకాడమీ, సోవియెట్ భూమి నెహ్రూ పురస్కారం, రాజ్యలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు, గోపీచంద్, జాతీయ సాహిత్య పురస్కారం, లోకనాయక్ ఫౌండేషన్ పురస్కారం పొందారు.

## వెన్నెలకంటి రాఘవయ్య



- **కాలం** : 1897 – 1981
- **జన్మస్థలం** : నెల్లూరు
- **రచనలు** : **అడవిపూలు, నాగులు, చెంచులు, సంచారజాతులు** వంటి పది పుస్తకాలు,


SA-30-06-2025 యానాదులు, భారతదేశంలో ఆదివాసులు' వంటి 22 పుస్తకాలు రాశారు.

సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని 21 నెలలు జైలు శిక్ష అనుభవించారు.

- **బిరుదు** : నెల్లూరు గాంధీగా ప్రసిద్ధి SA-29-06-2025
- **పురస్కారాలు** : 1973లో భారత ప్రభుత్వంచే పద్మభూషణ్

– స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసేవకులు, చరిత్రకారులు

## రవీంద్రనాథ్ ఠాగూర్



- విశ్వకవి, చిత్రకారుడు సంగీతకర్త, విద్యావేత్త
- బెంగాలీ, ఇంగ్లీష్‌లో అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ విస్తృత రచనలు చేశారు.
- 1913లో ఆయన రచించిన గీతాంజలికి నోబెల్ సాహిత్య బహుమానం పొందారు.
- జాతీయోద్యమ కాలంలో దేశాన్ని మేలుకొలిపిన మహనీయుడు.

Scanned with OKEN Scanner